క్లుప్తంగా

పోస్టల్‌లో భద్రాద్రి తలంబ్రాలు

ఖానాపూర్: భద్రాద్రిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవంలో ఉపయోగించిన తలంబ్రాలను పోస్టు ద్వారా అందిస్తామని జిల్లా తపాలా సబ్‌డివిజన్ అధికారి షఫీఉద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలంబ్రాలు కావాల్సిన వారు అందుబాటులో ఉన్న పోస్టాఫీసులో కానీ, సబ్ పోస్టాఫీసులో కానీ రూ.150 చెల్లిస్తే, 20 గ్రాముల స్వామివారి కల్యాణ తలంబ్రాలు, రెండు ముత్యాలు, ప్రసాదం నేరుగా తపాలా శాఖ ద్వారా ఇంటికే అందుతుందని పేర్కొన్నారు. రూ.450 చెల్లించిన వారికి గోత్రనామాలతో అర్చనలు చేయిస్తామని.. ఈనెల 27 వరకు అందుబాటులో ఉన్న పోస్టాఫీసుల్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 22 నుంచి 30వరకు సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా రోజు పూజాది కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 30న కల్యాణం, రథోత్సవం, మహాఅన్నదానం ఉంటుందన్నారు. నాయకులు అంకం రాజేందర్, జన్నారపు శంకర్, నాయిని సంతోశ్, సతీశ్‌రావు దేశ్‌పాండే, అల్లాడి వెంకటేశ్వర్లు, లాండేరి కిషన్, జనార్దన్, గంగాధర్, చందు, తదితరులు ఉన్నారు.

ఉత్సవాలు ప్రారంభం

కుంటాల: మండలకేంద్రంలోని రామకృష్ణ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సీతారామాంజనేయ విగ్రహాలకు అభిషేకం, గణపతి, గౌరిపూజ, కలశ స్థాపన తదితర కార్యక్రమాలను అర్చకుడు మోనాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ సీఐకి సన్మానం

ఖానాపూర్: ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఖానాపూర్ సీఐ నారాయణ నాయక్‌ను బుధవారం బంజారా సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్రావు, గోవింద్, కిషన్, శంకర్‌నాయక్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సాయం అందిస్తున్న పెరుక సంఘం సభ్యులు

సాక్షి ఎఫెక్ట్..

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలోని రంగపేటకు చెందిన పొలాస రవి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయమై 'సాక్షి'లో ఈనెల 20న 'దాతలు సాయం అందించరూ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన రంగపేటలోని పెరుక సంఘం సభ్యులు.. తమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. పొలాస రవి కూతురు జ్ఞాపికకు ఈ సాయం అందించారు.

యూత్ అసోసియేషన్ కార్యవర్గం



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్‌లోని నాయుడువాడ శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తోట శిరీష్ తెలిపారు. కోశాధికారిగా దుబ్బ నవీన్, ప్రచార కార్యదర్శిగా విరమల్ల అనిల్ కార్యవర్గ సభ్యులుగా రాకేశ్, శమంత, రాం మధుకర్, వాసుదేవ్, సందీప్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

సంఘాల ఎన్నిక



శంకర్

కుంటాల: మండలంలోని కుంటాల, అంబకంటి గ్రామాల్లో బుధవారం మున్నూరుకాపు, రజకసంఘాల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. అంబంటి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా గంగా సాగర్, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, కోశాధికారిగా రాజ్‌కుమార్, కార్యదర్శిగా వినోద్, కుంటాల రజకసంఘం అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షుడిగా కల్యాణ్, కోశాధికారిగా సదాశివ్ ఎన్నికయ్యారు.

వైభవంగా ఉగాది వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- దుక్కి దున్ని పూజలు చేసిన రైతులు



భైంసాలో పంచెకట్టులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

భైంసాటౌన్: శోభకృతు నామసంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో ఆలయాల్లో రద్దీ నెలకొంది. అనంతరం ఇళ్లలో ఉగాది పచ్చడి తయారు చేసుకుని కుటుంబసభ్యులతో సందడిగా గడిపారు. భైంసా ఏరియా స్పత్రి ముందు శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేశారు. మేరు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

భైంసాటౌన్: తెలుగు సంవత్సరం సందర్భంగా భైంసాలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు పంచెకట్టు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఉగాది పచ్చడి చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.

లోకేశ్వరం: ఏడాది పొడవునా చేసే కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలి. పంటలు బాగా పండాలి. మంచి ధర రావాలి. రైతులు కోరుకునేవి ఇవే. ఖరీఫ్‌పై ఆశలతో ఉగాది రోజున దుక్కి దున్ని సాగు పనులకు శ్రీకారం చుట్టారు రైతులు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్, లక్ష్మణచాంద, పార్‌పెల్లి, పొట్టపెల్లి(కే), పీచర, చామన్‌పెల్లి, కనకాపూర్ వంటి గ్రామాల్లో పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా చేన్ల వద్ద నాగలి దున్ని పూజలు చేశారు. రైతులు భూమాతకు పూజలు చేశారు. ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఇలేగాం, దేగాం, కుంసర, కామోల్, వానల్‌పాడ్, లింగ, మహాగాం గ్రామాల్లో పంచాగ శ్రవణం చేశారు.

తానూరు: తానూరు, బెంబర, ఎల్వి, బెల్‌తరోడా, మహాలింగి, ఖర్బాలా, దౌలతాబాద్, వాడవన, బామ్ని గ్రామాల రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. బోరిగాం, జౌలా(బి), మహాలింగి, ఖర్బాలా ఆలయాల్లో పూజలు చేశారు.

సారంగపూర్: మండలంలోని చించోలి(బి)లో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కుమ్మరి వెంకటేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కన్వీనర్ రాంశంకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు అయిటి చందు, బీజేపీ నాయకులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి, నరసింహస్వామి ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జేకేనగర్ కాలనీలో మంగళవారం రాత్రి నూతన తెలుగు సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీవాసులకు క్విజ్, భక్తి పాటలు పోటీలు నిర్వహించడంతోపాటు కోలాటం ఆడారు. జలేందర్, రమేశ్, రాములు, వెంకటేశ్, మురళీధర్, రమణ, మల్లేశ్, శ్రీనివాసరావు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జంగల్ హనుమాన్ శివ సాయి సమాజ్ ఆలయంలో పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. అంకం రాజేందర్, శ్రీనివాస్, రాజేశ్వర్ ఉన్నారు.

కుంటాల: మండలంలోని కుంటాల, కల్లూర్ తదితర గ్రామాల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. పండితులు ప్రకాశ్, మోనాజీ శాస్త్రీ పంచాగ శ్రవణం చేశారు.

నర్సాపూర్(జి):మండల కేంద్రంలో పెద్దహనుమాన్, వీర హనుమాన్, బోయవాడ హనుమాన్ ఆలయాల్లో నూతన జెండా ఆవిష్కరించారు. ఆలయాల్లో పురోహితులు నరహరిశర్మ పూజలు చేసి పచ్చడి పంపిణీ చేశారు. సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని గాంధీచౌక్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ప్రభాకర్, అనిల్, రమేశ్, నరేందర్, భజరంగ్ దళ్ జిల్లా బాధ్యులు కపిల్, పట్టణ ప్రముఖ్ నరేశ్ పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు ఆకుల సుదర్శన్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాజర్ల నారాయణవర్మ, అంకం గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి గజపల్లి నర్సయ్య, చెకుముకి కన్వీనర్ విశ్వేశ్వర్, ఉపాధ్యక్షుడు వట్టోలి ముత్తన్న, గంగన్న, నారాయణవర్మ పాల్గొన్నారు.

కడెం: మండలంలోని లింగాపూర్, కొండుకూర్, పాండ్వపూర్ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని నాగేశ్వరవాడలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. అయ్యన్నగారి భూమన్న, స్థానిక కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి పోశెట్టి, సచిన్, నవీన్ ఉన్నారు.

నిర్మల్‌టౌన్: పట్టణంలోని నటరాజ్‌నగర్ ఉమామహేశ్వర ఆలయంలో పూజారి మోహన్‌శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఆర్‌ఆర్ రెసిడెన్సీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కాలనీ అధ్యక్షుడు లక్కడి మోహన్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు శాంతిబాయ్‌పటేల్, కేంద్ర విత్తన పరిశోధన సంస్థ సభ్యులు అయ్యన్నగారి భూమయ్య, లక్కడి లింగారెడ్డి, టీటీడీ ధర్మప్రచార మండల సభ్యులు మంచిర్యాల నాగభూషణ్, రాజకుమార్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండల కేంద్రమైన దిలావర్‌పూర్‌తోపాటు ఆయా గ్రామాల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. శ్రీమాతాన్నపూర్ణ పాపహరేశ్వరాలయంలో ప్రధాన అర్చకుడు పంచాక్షరి పంచాంగ పఠనం చేశారు. దిలావర్‌పూర్ నవాంజనేయ ఆలయ ప్రాంగణంలో వేదపండితుడు సంజయ్‌శర్మ, పూజారులు శంకర్‌శర్మ, సకారం జోషి, సంతోశ్‌జోషి ఆధ్వర్యంలో పంచాంగ పఠనం చేశారు.



తానూరు: బామ్ని గ్రామంలో చేను వద్ద రైతులు



భైంసారూరల్: లింగా గ్రామంలో



లోకేశ్వరం శివాలయంలో భక్తుల పూజలు



సారంగపూర్: చించోలి(బి)లో పచ్చడి పంపిణీ



దిలావర్‌పూర్: మాడేగాంలో చేనులో రైతులు



నిర్మల్‌లో ఆర్‌ఆర్ రెసిడెన్సీ ఆధ్వర్యంలో పంపిణీ చేసేందుకు తీసుకెళ్తున్న ఉగాది పచ్చడి



లక్ష్మణచాంద: పార్‌పెల్లిలో పంచాంగ శ్రవణం..



నిర్మల్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పచ్చడి అందిస్తూ..



ఖానాపూర్: వేడుకల్లో పాల్గొన్న జేకేనగర్‌వాసులు

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : దాస్ కా దమ్‌కి
నారాయణ: బలగం

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో గురువారం జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

పొట్టపెల్లి(కే) వీడీసీ ఎన్నిక

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే)లో బుధవారం వీడీసీని గ్రామస్తులు ఎన్నుకున్నారు. వీడీసీ నూతన కమిటీ సభ్యులుగా శనిగారపు భూమేశ్, చెందలి నర్సయ్య, పోతగంటి అశోక్, మల్లయ్య, నితీశ్, పెంటన్న, వెంకటి, మహేశ్, అరుణ్, నాగుల నారాయణ, నారాయణ, భోజన్న, సంతోశ్ తదితరులు ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారు.

గుండెగాం గోస తీరేనా..!

- పునరావాస ప్యాకేజీ మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- త్వరలో గ్రామసభలో అభిప్రాయ సేకరణ



డబుల్‌బెడ్ రూం ఇళ్లలో ఉన్న గుండెగాంవాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి (ఫైల్)

భైంసారూరల్: భైంసా మండలంలో ముంపు ప్రాంతమైన గుండెగాం గ్రామ పునరావాసం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాని ఇప్పటికీ పునరావాసంపై అధికారులు చర్యలు వేగవంతం చేయడం లేదు. దీంతో ప్రస్తుతం ముంపు బాధితులు భైంసాలోని డబుల్‌బెడ్ రూం ఇళ్లలో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్నారు.. కాని తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు.

అధికారులు పునరావాస ప్యాకేజీపై త్వరితగతిన నిర్ణయం తీసుకుని తమ ఇబ్బందులు తీర్చాలని బాధితులు కోరుతున్నారు. ఇటీవల కలెక్టర్ వరుణ్‌రెడ్డి భైంసాలోని డబుల్‌బెడ్ రూం ఇళ్లల్లో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్న బాధితులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తాత్కాలిక ఆశ్రయంలో అవస్థలు..

ఏటా వర్షాకాలంలో పల్సికర్ రంగారావు ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో గుండేగాం గ్రామంలో ఇండ్లు, పంటపొలాలు నీట మునుగుతుండడం, అధికారులు తూతూమంత్రంగా తాత్కాలిక ఆశ్రయం కల్పించడం చేస్తున్నారు. గ్రామంలో ఏటా ముంపు సమస్య ఉండటంతో అధికారులు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భైంసా డబుల్‌బెడ్ రూం ఇళ్లల్లో వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పిస్తున్నారు.

కాగా డబుల్‌బెడ్ రూం ఇండ్లకు సంబంధించి రూ.మూడు లక్షల వరకు కరెంట్ బిల్లుల బకాయి ఉండడంతో విద్యుత్ అధికారులు తరచుగా సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో రోజుల తరబడి చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఓ చిన్నారి చీకట్లో వేడి కూరపై పడటంతో గాయపడ్డాడు. అంతేగాక గ్రామంలోని పొలాలకు వెళ్లేందుకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదని.. పునరావాసంపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

అధికారుల నివేదిక ఇలా..

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ప్రభుత్వం గుండెగాంకు రూ.61.30 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు గతంలో గ్రామంలో సర్వే చేశారు. కుటుంబాలు, జనావాసాలు, ఓపెన్ ప్లాట్లు తదితర వివరాలతో నివేదిక తయారు చేశారు. గ్రామంలో 271 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు.

గ్రామసభ నిర్వహిస్తాం

గుండెగాం పునరావాసంపై త్వరలోనే గ్రామసభ నిర్వహిస్తాం. గ్రామసభలో గ్రామస్తులకు పునరావాస నిబంధనలు తెలియజేస్తాం. గ్రామస్తుల అభిప్రాయం మేరకు అన్ని చర్యలు తీసుకుంటాం.
– చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్, భైంసా

అటెన్షన్ ఫ్లీజ్.. మురుగుకాల్వ నిర్మించరూ



లోకేశ్వరం: మండలంలోని నగర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. నిల్వనీటితో దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నామని డ్రెయినేజీలు నిర్మించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: విజయ్, నగర్ కార్యదర్శి, ఫోన్: 70323 75317

సీసీరోడ్డు పనులు ప్రారంభం




మన్మద్‌లో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తానూరు: మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఉపసర్పంచ్ సాయినాథ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. చంద్రకాంత్, మారుతి పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ.17 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులు నాణ్యతతో చేపడుతామని పేర్కొన్నారు. బాయామొల్ల భోజన్న, భోజారెడ్డి, మహేందర్‌రెడ్డి, నారాయణ, భోజన్న, రాములు, జుట్టు భూమన్న ఉన్నారు.


ప్రమాదకరంగా 161బీబీ పనులు



ప్రమాదకరంగా తవ్వినచోట కానరాని బోర్డులు



రోడ్డుకు ఇరువైపులా మొరం కుప్పలు



ముధోల్ క్వారీ గుంతలో నుంచి నీటిని ట్యాంకర్‌లో నింపుతున్న వ్యక్తి

భైంసాటౌన్: జిల్లాలో బాసర నుంచి భైంసా వరకు 161 బీబీ రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఉన్న వృక్షాలను తొలగిస్తున్నారు. తొలగించిన చెట్ల మొద్దులను గమనించక రాత్రి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే రోడ్లకు ఇరువైపులా రాళ్లు, రప్పలతో కూడిన మొరం కుప్పలు పోస్తున్నారు. పనులు జరుగుతున్న చోట మాత్రమే ప్రమాద హెచ్చరిక బోర్డులు తూతూమంత్రంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మార్గంలో రాత్రి రాకపోకలు సాగించే వాహనదారులకు ముప్పు పొంచి ఉంది. అంతేకాక నాసిరకం మొరం వేస్తున్నారనే విమర్శలున్నాయి. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కాలినడకన కొండగట్టుకు

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన అంజన్న దీక్షాపరులు కొండగట్టుకు పాదయాత్రగా బుధవారం బయలుదేరారు. లోకేశ్వరం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి 12 మంది కొండగట్టుకు బయలుదేరారు.